స్పీకర్‌ను కలిసిన కరాటే విద్యార్థులు

విద్యార్థి నవీన్‌కు
బ్లాక్‌బెల్ట్‌ను అందజేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి11 : జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. గంగాపూర్ గ్రామానికి చెందిన నవీన్ 12 ఏండ్ల వయసులోనే బ్లాక్ బెల్ట్ సాధించిన నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా బ్లాక్‌బెల్ట్, సర్టిఫికెట్‌ను అందుకున్నాడు. అదేవిధంగా మాస్టర్ కేశవ్‌గౌడ్ ఇటీవల కరాటేలో ప్రతిభ పురస్కార్ అవార్డు సాధించినందుకు గానూ స్పీకర్ సన్మానించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీనివాస్, సాయి యాదవ్, శేఖర్, మహేశ్, పద్మ ఉన్నారు.

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

నారాయణపేట, ఫిబ్రవరి 11: జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు గ్రామాల్లో పెట్రోలింగ్ పెంచామని, పెట్రో కార్, బ్లూ కోట్స్, మఫ్టీలో పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి వెళితే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఆ ఏరియాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేసేందుకు భయపడతారని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు ఎస్పీ సూచించారు.

నేడు మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

- పుర చైర్మన్ పదవికి నామినేషన్లు దాఖలు

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 11 : మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కొత్త వారిని ఎన్నుకునేందుకు రంగం సిద్ధమైంది. పురపాలిక సమావేశం ఏర్పాటు చేసేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. శనివారం 21వ వార్డు కౌన్సిలర్ ఆనంద్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఇక పోతే వైస్ చైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో కలిసిన 21వ వార్డు కౌన్సిలర్ ఆనంద్ కుమార్‌గౌడ్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. దాదాపు అన్ని పార్టీల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుల మద్దతు ఈయనకే ఉంది. అయితే వైస్‌చైర్మన్ పదవిని ముస్లిం మైనారిటీ కౌన్సిలర్‌కు కేటాయించే అవకాశం ఉన్నది. 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మొయిన్‌అలీ వైపు కాంగ్రెస్ నాయకులు మొగ్గు చూపుతున్నారు. బీఆర్ఎస్ తరపున కౌన్సిల్‌లో ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించిన షబ్బీర్‌అహ్మద్ సైతం తనకు వదిలేయాలని కోరినట్లు తెలిసింది. మరో పక్క 12వ వార్డు కౌన్సిలర్ షేక్‌ఉమర్ వైస్‌చైర్మన్ ఆశిస్తున్నట్లు సమాచారం. మొత్తంపై వైస్‌చైర్మన్ ప్రక్రియ మాత్రం రసవత్తంగా మారనుంది. అయితే బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కౌన్సిలర్లతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు నామినేషన్ దాఖలు చేయించినట్లు సమాచారం. కౌన్సిలర్లను కాపాడుకొనే పనిలో ఆయా పార్టీల నాయకులు తలమునకలయ్యారు.

సగానికిపైగా ఉంటే సరి..

గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా సోమవారం నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే కౌన్సిలర్లలో సగం కంటే ఒకరు ఎక్కువ ఉండి ఓటింగ్‌లో పాల్గొంటే ఆ పార్టీకే చైర్మన్ పీఠం దక్కనుంది. మొత్తం పురపాలికలో 49మంది కౌన్సిలర్లు ఉండగా, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే ఓటు కలుపుకొని మొత్తం 50 ఓట్లున్నాయి. చైర్మన్ ఎన్నిక సందర్భంగా హాజరయ్యే వారిలో 26మంది ఏ అభ్యర్థిని బలపరిస్తే ఆయనకే పుర చైర్మన్ పదవి దక్కనుంది. వైస్ చైర్మన్ అభ్యర్థికి సైతం ఇదే పాటిస్తారు. మొత్తం మీద కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు.

పూసల్‌పాడ్ టాలెంట్ టెస్టుకు విశేష స్పందన

మరికల్/ధన్వాడ, ఫిబ్రవరి 11 : నారాయణపేట జిల్లాలో పదో తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటు చేసిన పూసల్‌పాడ్ టాలెంట్ టెస్టు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ టెస్ట్‌కు 210 మంది విద్యార్థులు హాజరైనట్లు ఉపాధ్యాయుడు వెంకటేశ్ తెలిపారు. అదేవిధంగా ధన్వాడ మండలంలో నిర్వహించిన టాలెంట్‌టెస్ట్‌కు 150 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, నర్సింహులు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 : పదో తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో మక్తల్‌లో ఆదివారం పూసలపాడు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తహసీల్ మండల నాయకుడు నర్సిరెడ్డి తెలిపారు. షేర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూసలపాడు టాలెంట్ టెస్ట్‌ను మక్తల్‌లోని కస్తుర్బా, గురుకుల పాఠశాలతోపాటు పలు పాఠశాలల్లో నిర్వహించగా విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సీనియర్స్ జట్ల ఎంపిక

క్రీడాకారులతో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 11 : ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సీనియర్స్ బాలుర, బాలికల జట్ల ఎంపికలు జడ్చర్ల మండలం కోడ్గల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం నిర్వహించారు. కరీంనగర్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ఎంపికైన క్రీడాకారులు ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య హాజరై ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమత, పీఈటీ శంకర్, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు నిరంజన్, సభ్యులు తఖీ, అన్వర్, యాదయ్య, నాగిరెడ్డి ఉన్నారు.

CAUTION NOTICE NOT TO PURCHASE THE PROPERTY

My clients Smt. Qairunissa Begum W/o late M.A.Rasheed and 26 others have instituted a suit against Smt. Safia Begum W/o late M.A.Hameed and 106 respondents seeking the relief of partition and separate possession of the suit schedule property in respect of the land in Sy.No.280 Paiki, totally admeasuring Acs.8-00, situated at Jadcherla village and Mandal, Mahabubnagar District on the file of Hon'ble Senior Civil Judge, Mahabubnagar vide O.S.No.47 of 2018 and the Hon'ble Court granted absolute injunction in the said suit. The said suit is pending before the Hon'ble Court. Be it known to all concerned that some persons are engaged in sale and purchase of the above mentioned property suppressing the filing of the suit and injunction order. In case, the sale or purchase of the above mentioned property is illegal and is punishable under the law.

The general public is hereby made aware that it may refrain from purchase or any part or other of the above mentioned property. All General Public are hereby informed not to deal or carryout any transaction i.e, sale, mortgage, GPA etc, with anyone in respect of the said property as the same is pending before the Hon'ble Senior Civil Judge, Mahabubnagar.

Hence this notice.

MD.SHUJATH ALI, Advocate
5-226/C, Bhavani Nagar X Road,
Jadcherla, Mahabubnagar District.
Cell No. 9703232541

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

మల్లాపూర్‌లో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

- హాజరైన ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్, ఫిబ్రవరి11 : మండలంలోని మల్లాపూరం గ్రామంలో ఆదివారం లక్ష్మీచెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పీఠార్చనలు, జలాధివాసంతోపాటు పలు పూజాకార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాలకు స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎంపీ, మాజీ ఎమ్మెల్యే పూజలు

లక్ష్మీచెన్నకేశవస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మసిగుండ్లపల్లిలో నిర్వహిస్తున్న కోట మైసమ్మ ఉత్సవాల్లోనూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, ఎంపీపీ బరిగెల సుదర్శన్, నాయకులు సుధాబాల్‌రెడ్డి మండలాధ్యక్షుడు పాండుయాదవ్, మాజీ సర్పంచులు సుమతమ్మ, జంగిరెడ్డి, రాధిక, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

క్రీడా మైదానం పరిశీలన

ఇండోర్ స్టేడియాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 11 : జిల్లా కేంద్రంలోని ప్రధాన క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న వాలీబాల్ అకాడమీ హాస్టల్, చిల్డ్రన్ ప్లేగ్రౌండ్, ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించి డీవైఎస్ఓ శ్రీనివాస్ ను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ పట్టణంలో లెప్రసీ కాలనీలోని వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఇందులో అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నవీరయ్య, సి రాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్, మతీన్, సుధాకర్‌రెడ్డి, పర్వేజ్, రామస్వామి ఉన్నారు.

ఉర్దూఘర్‌ను పునఃనిర్మించాలి

జిల్లా కేంద్రంలోని ఉర్దూఘర్‌ను పునఃనిర్మించాలని కోరుతూ ఇమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుక్‌హుస్సేన్, ఇమాన్ కమిటీ ఫౌండర్ మహ్మద్‌సలీం, అయూబ్, ఉమర్ తదితరులు ఉన్నారు.

వడ్డేమాన్‌లో కాలనీలోని రోడ్డును శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), ఫిబ్రవరి 11 : నియోజకవర్గంలోని ప్రతి పల్లెనూ స్వచ్ఛ గ్రామంగా మార్చుకుందామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చింతకుంట మండలం పెద్దవడ్డెమాన్‌లో స్థానిక నాయకులు, కార్మికులతో, అధికారులతో కలిసి చీపురుతో వీధులను శుభ్రం చేసి, మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పరిసరాలతోపాటు కాలనీల్లో చెత్త లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ పనులు నిరంతరం కొనసాగాలని గ్రామాధికారులను ఆదేశించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

విద్యారంగాన్ని నిరాశ పర్చిన బడ్జెట్

నారాయణపేట, ఫిబ్రవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగ బలోపేతానికి ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశ పరిచిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి అజయ్ ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీలకు కేటాయించిన నిధులు కనీస సౌకర్యాలకు సరిపోవన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్లు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బడ్జెట్‌లో వాటి ప్రస్తావనే చేయలేదన్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలను సవరణ చేసి ప్రొఫెసర్ కొఠారీ కమిషన్ ప్రతిపాదించిన విధంగా విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఫిబ్రవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వారం మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతానికి ఆశించినంతగా నిధులను కేటాయించలేదని తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రాజాగౌడ్, ఆంజనేయులు ఉన్నారు.

నిధులు కేటాయించాలి

పాలమూరు, ఫిబ్రవరి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యారంగానికి రూ.21. 389 కోట్లు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, నందు, రాము, రామాంజనేయులు, సురేశ్, శ్రీనాథ్, బాలకృష్ణ, శ్రీధర్ ఉన్నారు.

ఎస్సైకి సన్మానం

మూసాపేట, ఫిబ్రవరి 11 : మండలానికి కొత్తగా వచ్చిన ఎస్సై సుజాతను మండల నాయకులు పోలీస్‌స్టేషన్‌లో పూలబొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో ఎస్సైని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహాయాదవ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

జడ్చర్ల, ఫిబ్రవరి 11 : జడ్చర్ల సాయినగర్ కాలనీలోని సకలదేవతల ఆలయంలో వాసవీ మాత ఆత్మార్పణ దినం నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామునుంచే గణపతిపూజ, గోమాతపూజ, పుణ్యాహవాచనం, అమ్మవారికి విశేష ఫల, పంచామృత, సుగంధ, జలాభిషేకాలు నిర్వహించి హోమాలు చేపట్టారు. అనంతరం మహిళలు కుంకుమార్చన చేయగా అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పాలాది రమేశ్ దంపతులు, పాలాది నవీన, శ్రీదేవి, శ్రీలక్ష్మి, సుష్మ, జయమ్మ, బాలేశ్వరి, మీనాకుమారి, కృష్ణమ్మ, సుధారాణి, కృష్ణారావు ఉన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో సత్తాచాటాలి



జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

- డీవైఎస్ఓ శ్రీనివాస్

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 11 : రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో విజేతగా నిలవాలని జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేటలో ఈ నెల 16నుంచి 19వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా బాల, బాలికల జట్ల ఎంపికలను ఆదివారం స్థానిక క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, రాష్ట్రస్థాయి టోర్నీలో ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం సెక్రటరీ కురుమూర్తి, చెన్నవీరయ్య, శ్రీరాములు, ఉమామహేశ్వర్‌రెడ్డి, మత్యం, రామచంద్రయ్య, సూర్యప్రకాశ్, నర్సింహులు, వేణుగోపాల్‌రెడ్డి, పాపారాయుడు, రాజవర్ధన్‌రెడ్డి, మల్లేశ్, గణేశ్, శివానీ తదితరులు పాల్గొన్నారు.

జట్టు వివరాలు..

బాలుర జట్టు : పాండు, అజయ్, నరేశ్ గౌడ్, గౌతమ్, సురేశ్, దేవ్‌సింగ్, ప్రణీత్, నాగరాజు, మణికంఠ, కృష్ణ, రాము, కార్తీక్, అనిల్, జే కార్తీక్, రాజేశ్, చందు.

బాలికల జట్టు : శీరిష, ఇంద్రజ, మౌనిక, సోను, ఇందుబాయ్, ఇందుప్రియ, నందిని, కావేరి, చందన, లావణ్య, రీతు, స్వాతి.

క్రీడాకారులకు అభినందన

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 11 : భద్రాది జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. బాలుర విభాగంలో అంకుర్‌జీవన్ వెండి, బాలికల విభాగంలో ద్రిద్ధ యాదవ్ కాంస్య పతకం సాధించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతయ స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కోచ్‌లు ఆనంద్, సునీల్, సాదిక్ అలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

13న తాడులాగుడు పోటీలు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 : మండలకేంద్రంలో ఈనెల 13న బాలికలు మహిళలకు తాడులాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నారాయణపేట జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీ గోపాలం తెలిపారు. ఆదివారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకొని (జాతీయ మహిళా దినోత్సవం) సందర్భంగా 13వ తేదీ ఉదయం 9గంటలకు మక్తల్ మినీ స్టేడియంలో ఓపెన్ టు ఆల్ బాలికలు, మహిళలకు తాడులాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించాలనే సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆసక్తిగల బాలికలు, మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాన్‌సింగ్, పీఈటీలు రమేశ్, దామోదర్, అమ్రిశ్ ఉన్నారు.

గొర్రెల పంపిణీ త్వరగా చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న శాంతయ్యయాదవ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 : గొర్రెల పంపిణీ పక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా గొర్రెల కాపరుల సహకార యూనియన్ చైర్మన్ శాంతయ్యయాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక సభ్యులు (గొర్రెకాపరులు) 16,072 మంది ఉన్నారన్నారు. గత ప్రభుత్వ గొర్రెల పంపిణీ పథకం అమలు చేసిందని, ఈ పథకం కింద ఒక యూనిట్‌కు రూ.లక్షా75వేలు నిర్ణయించారు. అందులో 25శాతం చొప్పున రూ.43,750లు లబ్ధిదారుల నుంచి కలెక్టర్ అకౌంట్‌లో జమ చేసినట్లు తెలిపారు. 1,377మందికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగతా కాపరులకు దాదా పు రూ.70 కోట్ల 34లక్షలు మే-2023 జమ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపై చర్యలు తీసుకొని మిగతా యూనిట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ బాలమణియాదవ్, డైరెక్టర్లు రాజగోపాల్‌యాదవ్, లక్ష్మణ్ కురుమ, సంఘం నాయకుడు రమేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

బీసీలకు మొదటి ప్రాధానమివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌కుమార్

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 11 : పాలమూరు పార్లమెంట్ పరిధిలో డెబ్భై శాతం జనాభా బీసీ కులాలే ఉన్నాయని, ఆర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే బీసీ లకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వినయ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఒక బీసీ నాయకుడుగా ఎదిగి దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చిన కేంద్ర మాజీ మంత్రి మల్లికార్జునరావు విగ్రహాన్ని తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో నాయకులు బాబుగౌడ్, అశోక్, సంధ్యారాణి, మల్లేశ్, దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

కోయిలకొండ, ఫిబ్రవరి 11 : ఇంటర్‌లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని డీఐఈవో శ్రీధర్ సుమన్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించే దిశగా అధ్యాపకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలనారాయణతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బదిలీ

కోయిలకొండ, ఫిబ్రవరి 11 : కోయిలకొండ ఎంపీడీవో జయరాం నారాయణపేట జిల్లాకు బదిలీ అయ్యారు. 2021 మేలో బాధ్యతలు చేపట్టిన జయరాం విధి నిర్వహణలో అందరి నుంచి మన్ననలు అందుకున్నారు. బదిలీపై వెళ్తున్న ఆయన్ను కార్యాలయ సిబ్బందితోపాటు వివిధ పార్టీల నాయకులు కలిసి అభినందించారు.

నేడు జిల్లా కబడ్డీ జట్లు ఎంపిక

మరికల్, ఫిబ్రవరి 11 : నారాయణపేట జిల్లా కబడ్డీ జూనియర్ జట్ల ఎంపిక సోమవారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డోకూరి తిరుపతిరెడ్డి తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కబడ్డీ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికలు సోమవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తామని, ఎంపికైన జట్లు ఈనెల 16నుంచి 19వ తేదీ వరకు సూర్యాపేట జిల్లా చింతలపాలెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బాలుర విభాగంలో 70 కేజీల బరువు, బాలికల విబాగంలో 65 కేజీల బరువు కల్గిన వారు 20/03/2008 తర్వాత జన్మించిన వారు అర్హులని, క్రీడాకారులు ఒరిజనల్ ఆధార్‌కార్డు, పదో తరగతి మెమో జిరాక్స్‌లు తీసుకరావాలని సూచించారు. వివరాలకు 9908933358, 9985523534 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

పాలమూరు, ఫిబ్రవరి 11: మహబూబ్‌నగర్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆదివారం జిల్లా సమగ్రశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐకాస జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అతి త్వరలో జిల్లాలోని ఎమ్మెల్యేలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అ